




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :129 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 13 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 129 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 13 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelluru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## కుటుంబ సమేతంగా నారావారిపల్లెకు మంత్రి నారా లోకేశ్

- ప్రతి ఏటా సంక్రాంతి వేళ సొంతూరుకు నారా ఫ్యామిలీ
- హైదరాబాద్ నుంచి తిరుపతి వచ్చిన లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్
- ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను తమ స్వగ్రామం నారావారిపల్లెలో జరుపుకుంటారు. పూర్తి సంప్రదాయబద్ధంగా భోగి, సంక్రాంతి వేడుకలు జరుపుకుంటారు. చంద్రబాబు ఇప్పటికే తిరుపతి చేరుకోగా, మంత్రి నారా లోకేశ్ కూడా కుటుంబ సమేతంగా ఈ సాయంత్రం హైదరాబాద్ నుంచి తిరుపతి వచ్చారు. ఇండిగో విమానంలో వచ్చిన లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్ లు రేణిగుంట ఎయిర్ పోర్టు నుంచి రోడ్డుమార్గం ద్వారా

వివరాలు 2లో..



# పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్... ప్రారంభించిన సీఎం చంద్రబాబు



- తిరుపతి జిల్లా తిరుచానూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ పథకం ప్రారంభం
- మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని చంద్రబాబు వెల్లడి
- కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతి జిల్లా తిరుచానూరులో పర్యటించారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సీఎన్ జీ వాహనాలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.ఇంధనం విషయంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని అన్నారు. స్వచ్ఛమైన పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఏజీ అండ్ పి ప్రథమ్-థింక్ గ్యాస్ సరఫరా అమల్లో ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్యే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చంద్రబాబు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించినట్టు వివరించారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరా కోసం 5 కంపెనీలను సంప్రదించామని చెప్పారు. గ్యాస్ పైప్ లైన్ ను మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని తెలిపారు.ఏపీకి పుష్కలంగా సహజ వనరులు ఉన్నాయని, ఏపీలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ను ఇతర రాష్ట్రాల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు వేస్తోందని, ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తుల ఎగుమతి కూడా చేస్తామని చెప్పారు.

## సంక్రాంతి జోష్.. ఆత్రేయపురంలో కేరళ తరహా పడవ పోటీలు



పెన్ పవర్ డెస్క్:డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరిం చుకుని ఎమ్మెల్యే సత్యానందరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. దీంతో పాటు ఈత పోటీలు నిర్వహించారు. వీటిని తిలకించేందుక పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివ చ్చారు. ఆత్రేయపురంలోని ప్రధాన పంట కాల్వలో ఈ పోటీలు జరుగుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్... ముగ్గురు నక్సల్స్ మృత్యువాత



- బీజాపూర్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనా స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు గుర్తింపు
- ఇంకా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావో యిస్టులు మృతి చెందారని పోలీసులు ప్రకటించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల సంయుక్త బృందం యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ నిర్వహించారని, సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని

వివరాలు 2లో..

## పీ-4 విధానంలో భాగస్వాములవ్వండి



పెన్ పవర్ డెస్క్:ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్ షిప్) విధానంలో భాగస్వా ములు కావాలని ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలని ఆకాంక్షించారు. మనం, మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండటమే పండుగ అని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగిపోయి, సమాజంలో

వివరాలు 2లో..



'భోగ భాగ్యాలనిచ్చే భోగి సరదానిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ' కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ..
మీకు, మీ కుటుంబ సభ్యులకు భోగి శుభాకాంక్షలు

## సంక్రాంతికి చలో.. హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ



పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్, చౌటుప్పల్ గ్రామీ ణం: సంక్రాంతి పండగ నేపథ్యం లో హైదరాబాద్ నగరవాసులు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. చౌటుప్పల్

వివరాలు 2లో..

## కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత



- కెనడా ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన జస్టిన్ ట్రూడో
- ప్రధాని పదవి రేసులో అనిత ఇందిరా ఆనంద్
- అనూహ్యరీతిలో పోటీ నుంచి వైదొలగిన అనిత
- ఇకపై ఎంపీగా కూడా పోటీచేయబోనని వెల్లడి

వివరాలు 2లో..

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్



- ఓ స్థల వివాదంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- వెంకటేశ్, రానా, తదితరులపై కేసు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు

పెన్ పవర్ డెస్క్: డెక్కన్ కిచెన్ హొటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఏ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హొటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హొటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో... ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ

వివరాలు 2లో..

## ఎన్నికలంటేనే భయం వేస్తోంది



పెన్ పవర్ డెస్క్: రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా ఇంకా సమస్యలున్నాయని మాజీ సీఎం, భాజపా నేత కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. విజయవాడలో హైకోర్టు న్యాయవాది రవితేజ ఆధ్వర్యంలో నిర్వహిం చిన 'సంక్రాంతి

వివరాలు 2లో..

## మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత



పెన్ పవర్ డెస్క్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారికి సాయం అందించి హోం మంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. ఆదివారం పాత గాజువాక జంక్షన్‌లో ఓ ద్విచక్రవాహనాన్ని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఓ చిన్నారి గాయపడింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న హోం మంత్రి అనిత కాన్వా య్‌ను ఆపి.. ప్రమాద బాధితులకు సాయం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

వివరాలు 2లో..

## మీరు ఆ పని చేయండి.. వచ్చే ఎన్నికల్లో పోటీ చెయ్యను

### బీజేపీకి కేజ్రీవాల్ ఛాలెంజ్



పెన్ పవర్ డెస్క్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఢిల్లీలోని మురికివాడలను కూల్చేస్తోం దని ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ మురికివా డలు నిర్మిస్తానని చెప్పి.. విలాసవంతమైన శీష్ మహల్ నిర్మించుకున్నాడని కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు కేజ్రీ కౌంటర్ ఇచ్చారు. ఆదివారం (జనవరి 12) షకుర్ బస్తీలోని మురికివాడలను కేజ్రీవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి మురికివాడలంటే ప్రేమ లేదు.. అది సంపన్నుల పార్టీ.. వాళ్లకు మురికివాడల వాళ్లతో సంబంధం ఏంటి..? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు మురికివాడల ప్రజలను కీటకాలుగా పరిగణిస్తారని ఆరోపించారు. ఎన్నికల ముందు మాత్రమే మురికివాడల సమస్యల గురించి వాళ్లు మాట్లాడుతారని.. ఆ తర్వాత వారు మురికివాడల భూములు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఫ్యాన్ స్పీడ్ కు చెక్

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సభలో మోదీని ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిజమేననిపిస్తుంది. మీ స్కూల్.. నా స్కూల్ ఒకటేనని చంద్రబాబు అన్నది అభివృద్ధి.. విజన్ గురించి. అయితే ప్రత్యర్థిని కట్టడి చేయడానికి దూరం చేయడంలో కూడా ఇద్దరి స్కూలు ఒకటే. మోదీ మంత్రాంగంతోనే నేడు అనేక రాష్ట్రాల్లో కమలం పార్టీ జెంగా ఎగురగలిగింది. ఏ ఎన్నిక జరిగినా అది బీజేపీ ఖాతాలో పడటం సర్వసాధారణమయింది. జనాలకు కూడా ఇది పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పనిలేకుండా పోయింది. ఎందుకంటే ముందుగానే బీజేపీ విజయాన్ని అంచనా వేసుకుంటున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే సిలబస్ ను పాటిస్తున్నట్లే కనిపిస్తుంది. ప్రత్యర్థులు బలంగా ఉన్న చోట వీక్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. పైకి ఎవరికీ ఇది అర్థం కాకపోయినా లోతుగా అధ్యయనం చేసే రాజకీయ విశ్లేషకులకు మాత్రం ఇది సులువుగానే అర్థమవుతుంది.

**ఎప్పుడు ఎన్నికలు వచ్చినా...?**

ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కూటమి అధికారంలోకి రావాలన్నది చంద్రబాబు ఆలోచన. అందుకు మూడు పార్టీలూ కలసి పోటీ చేస్తాయి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ బలమైన శత్రువు. జగన్ ను అంత తేలిగ్గా చంద్రబాబు అంచనా వేయరు. ఎందుకంటే 2024 ఎన్నికల్లోనూ జగన్ ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లు తెచ్చుకున్నారంటే ఆషామాషీ కాదన్న సంగతి నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. ఐదు శాతం ఓట్లు పెరిగినా సీట్లు గల్లంతవుతాయి. అందుకే జగన్ కు బలమైన ప్రాంతాల్లో చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేక స్ట్రాటజీలతో చంద్రబాబు వెళుతున్నట్లే కనిపిస్తుంది. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే మరొక వైపు జగన్ ను మరింత బలహీనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు నిరంతరం స్కెచ్ వేస్తుంటారన్నది కాదనలేని వాస్తవం.

**పవన్ ను ప్రయోగించి...**

అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ప్రయోగించినట్లు సమాచారం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు యువతలోనూ, సామాజికవర్గంలోనూ బలమైన పట్టుంది. రాయలసీమలో జగన్ బలం తక్కువేమీ కాదు. అక్కడ రెడ్డి సామాజికవర్గం ఎక్కువ కావడంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో పాటు టీడీపీ వ్యతిరేక ఓట్ల శాతం ఒకింత ఎక్కువగానే ఉన్నాయి. కానీ గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా రాయలసీమలోనూ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పవన్ కల్యాణ్ కూడా ఒక కారణమని ఆయన నమ్ముతున్నారు. అందుకే జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే కేవలం వైసీపీని మూడు సీట్లకే పరిమితం చేయగలిగామన్నా, ఎన్నడూ గెలవని సీట్లను గెలుచుకున్నా, సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గాలను సొంతం చేసుకున్నా అందులో పవన్ కల్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు.

**బలిజ సామాజికవర్గం ఓట్లను...**

అందుకే రాయలసీమపై పవన్ కల్యాణ్ ను చంద్రబాబు ప్రయోగించినట్లే కనపడుతుంది. పవన్ కల్యాణ్ పర్యటించకున్నా ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి బలంగా ఉంటుంది. ఇక కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో తెలుగుదేశం పార్టీ పట్టు సడలదు. ఇక రాయలసీమలో దాదాపు యాభై రెండు నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకోవాలంటే అంత సులువు కాదు. జగన్ ను దెబ్బకొట్టాలంటే అక్కడ ఉన్న మరో బలమైన సామాజికవర్గం బలిజలను తమవైపునకు తిప్పుకోవాలి. అందుకే పవన్ కల్యాణ్ తరచూ కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. చంద్రబాబు సూచనల మేరకే పవన్ కల్యాణ్ సీమ జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారని సమాచారం. కడపలో కూడా క్యాంప్ కార్యాలయం ప్రారంభిస్తానని పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన వెనక కూడా ఇదే ప్రధాన కారణం అని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు స్కూలులో సిలబస్ మారినట్లే కనిపిస్తుంది.

# కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత

**పెన్ పవర్ డెస్క్:** కెనడా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్టు భారత సంతతి మహిళా నేత, ప్రస్తుత రవాణా శాఖ మంత్రి అనిత ఇందిరా ఆనంద్ ప్రకటించారు. ఇటీవల ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్టు జస్టిన్ ట్రూడో ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో తదుపరి ప్రధాని రేసులో అనిత కూడా ఉన్నారు. పీఎం రేసులో తుది ఐదు మంది నేతల్లో ఆమె ఒకరు. ఇప్పుడు అనూహ్య రీతిలో ఆమె రేసు నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు, మళ్లీ ఎంపీగా పోటీ చేయనని సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్తులో విద్యారంగంలో సేవలు అందించాలని కోరుకుంటున్నానని అనిత తెలిపారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకు పదవీ బాధ్యతల్లో కొనసాగుతానని వెల్లడించారు. 57 ఏళ్ల అనిత ఆనంద్ తమిళ, పంజాబీ మూలాలున్న వ్యక్తి. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన డాక్టర్, తల్లి పంజాబ్ కు చెందిన మహిళ. అనిత 2019లో కెనడాలోని ఓక్ విల్లే పార్లమెంటు స్థానం నుంచి గెలుపొందారు. ట్రూడో క్యాబినెట్ లో తొలుత ప్రజా సేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రవాణా మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు.

# ఎన్నికలంటేనే భయం వేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

ఆత్మీయ కలయిక' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు నీటి వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. దేశంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిం దన్నారు. ఎన్నికలంటే భయం వేస్తోందని.. రానున్న రోజుల్లో పోటీ చేయలేమని వ్యాఖ్యానించారు. డబ్బు లూటీ చేసే వాళ్లు కొందరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని.. ప్రజలు వారికి ఓట్లు కూడా వేస్తున్నారని చెప్పారు. నాయకులు, అధికారులు కలిసి పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఏ పార్టీలో ఉన్నా వ్యక్తిగా తాను మారలేదన్నారు.

పేదవారికి సాయం చేసే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. దేశ అభివృద్ధి కోసం భాజపా (%దీజ్రీ%) కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్

- మొదటి పేజీ తరువాయి

స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ... గతేడాది జనవరిలో దగ్గుబాటి ఫ్యామిలీ ఆ హోటల్ ను పూర్తిగా నేలమట్టం చేసింది. దాంతో నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు.

నిన్న నందకుమార్ పిటిషన్ ను విచారించిన కోర్టు... దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘనపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో...

ఫిలింనగర్ పోలీసులు దగ్గుబాటి ఫ్యామిలీపై 448, 452, 458, 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఏ1గా దగ్గుబాటి సురేశ్, ఏ2గా వెంకటేశ్, ఏ3గా దగ్గుబాటి రానా, ఏ4గా దగ్గుబాటి అభిరామ్ లను పేర్కొన్నారు.

# మీరు ఆ పని చేయండి.. వచ్చే ఎన్నికల్లో పోటీ చెయ్యను

- మొదటి పేజీ తరువాయి

లాక్కుంటారని నిప్పులు చెరిగారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మురికివాడలను విస్మరించి, ఓట్ల కోసం కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారిపై కపట ప్రేమ చూపిస్తోందని ఫైర్ అయ్యారు. "మీకు సవాల్ చేస్తున్నా.. మురికివాడల ప్రజలపై మీరు పెట్టిన కేసులన్నీ ఉపసంహరించుకోండి. ఏ భూమి నుండి వాళ్లను వెళ్లగొట్టారో అదే భూమిలో వారందరికీ ఇళ్లు ఇస్తామని కోర్టులో అఫిడవిట్ సమర్పించండి. బీజేపీ ఈ పని చేస్తే వచ్చే నేను ఎన్నికల్లో పోటీ చేయను" అని బీజేపీ కేజ్రీవాల్ ఛాలెంజ్ విసిరారు.

గత ఐదేళ్లలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మురికివాడల నివాసుల కోసం కేవలం 4,700 ఫ్లాట్‌లను మాత్రమే నిర్మించిందని.. ఆ పార్టీ తీరుతో నగరంలోని 4 లక్షల మురికివాడల కుటుంబాలు అల్లాడిపోతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ఈ వేగంతో మురికివాడల్లో నివసించే వారందరికీ గృహాలను అందించడానికి 1,000 సంవత్సరాలు పడుతుందని సెటైర్ వేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికలు ముగిసిన వెంటనే మురికివాడలను కూల్చివేయడానికి మార్గం సుగమం చేశారని ఆరోపించారు. మురికివాడల ఆక్రమిత భూములను రైల్వే శాఖ ఇప్పటికే టెండర్లు వేసిందని.. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను కూల్చేస్తోందని ఆరోపించారు.

# సంక్రాంతికి చలో.. హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ

- మొదటి పేజీ తరువాయి

మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇక్కడ అరకిలోమీటరు మేర ట్రాఫిక్ నిలిచింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలను 12 గేట్ల ద్వారా టోల్ సిబ్బంది పంపిస్తున్నారు. ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాటి కోసం 4 గేట్లు కేటాయించారు. రైళ్లలో రిజర్వేషన్ దొరక్కపోవడం, ప్రైవేటు బస్సుల్లో ఛార్జీలు భారీగా ఉండటంతో కొంత మంది బైక్‌లు, కార్లలో వెళు‌తున్నారు. ఆదివారం వేకువజాము నుంచే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. మరోవైపు ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో రద్దీ పెరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే మార్గంలో వాహనాలు కిక్కిరిశాయి. నగరం నుంచి జిల్లాలకు వెళ్లే మార్గాల్లోనూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్లు, ఎల్బీనగర్ కూడలిలో ప్రయాణికుల రద్దీ నెలకొంది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్... ముగ్గురు నక్సల్స్ మృత్యువాత

- మొదటి పేజీ తరువాయి

సుందర్‌రాజ్ వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించామని తెలిపారు. చనిపోయిన ముగ్గురు మావోయిస్టులు యూనిఫామ్‌లో ఉన్నారని వివరించారు.

కాగా, ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. గతేడాది నవంబర్ నుంచి నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. 2025లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కలిపి ఇప్పటికే 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో అటవీప్రాంతంలో మూడు రోజులపాటు జరిగిన యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు నక్సల్స్ చనిపోయారు. జనవరి 6న ఈ ఆపరేషన్ ముగిసింది. ఇక జనవరి 9న సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. జనవరి 3న రాయ్‌పూర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గతేడాది 2024లో రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం 219 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

# మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత

- మొదటి పేజీ తరువాయి

దగ్గరుండి వారిని ఆస్పత్రికి పంపించారు. హోం మంత్రి స్పందించడంతో ట్రాఫిక్ పోలీసులు కూడా వెంటనే అప్రమత్తయ్యారు.

# పీ-4 విధానంలో భాగస్వాములవ్వండి

- మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని తాను మనస్ఫూర్తిగా నమ్ముతున్నానన్నారు. ఇందులో భాగంగా ప్రతిపాదించిన పీ-4 విధానంలో భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్య, ఆదాయ, ఆనంద రాష్ట్రం కోసం సంకల్పం తీసుకుందామని కోరుతూ పీ4 విధాన పత్రాన్ని విడుదల చేశారు.

# కుటుంబ సమేతంగా నారావారిపల్లెకు మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

నారావారిపల్లె బయల్దేరారు. కాగా, లోకేశ్ కు ఎయిర్ పోర్టు వద్ద టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు స్వాగతం పలికారు. కూటమి నేతలను చూడగానే లోకేశ్... బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు.

# అంత అహంకారం మంచిది కాదు: సీఎం స్టాలిన్ పై గవర్నర్ ఫైర్

### తమిళనాడు సర్కారుకు, గవర్నర్ కు మధ్య మాటల యుద్ధం

### స్టాలిన్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన గవర్నర్

### దేశాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించని నేత అంటూ స్టాలిన్ పై గవర్నర్ విమర్శలు

తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమిళనాడు అభివృద్ధిని చూస్తుంటే గవర్నర్ కు మింగుడుపడడంలేదని, ఇటీవల అసెంబ్లీకి వచ్చి కూడా ప్రసంగించకుండా వెళ్లిపోయారని సీఎం స్టాలిన్ ఆరోపించారు. గవర్నర్ చర్యలు చిన్న పిల్ల చేష్టల్లా ఉన్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో, గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా మాటల్లో పదును పెంచారు. తమిళనాడు రాజ్ భవన్ సోషల్ మీడియా ఖాతా నుంచి ఘాటైన ట్వీట్ వెలువడింది.

జాతీయ గీతాన్ని గౌరవించాలని, రాజ్యాంగం పేర్కొంటున్న ప్రాథమిక విధులను పాటించాలని చెబితే దాన్ని అసంబద్ధమని, చిన్న పిల్లల చేష్టలు అని సీఎం స్టాలిన్ మాట్లాడుతున్నారని ఆ ట్వీట్ లో మండిపడ్డారు. దేశమే సర్వోన్నతమైనది, రాజ్యాంగమే అత్యున్నత విశ్వాసం అనే విషయాలను గ్రహించకుండా... భారత్ ను ఓ దేశంగా గుర్తించని రీతిలో, దేశ రాజ్యాంగాన్ని కూడా అగౌరవపరుస్తున్నారంటూ స్టాలిన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. అంత అహంకారం మంచిది కాదు అని గవర్నర్ ఆర్ఎన్ రవి హితవు పలికారు. ఇటీవల నూతన సంవత్సరాది సందర్భంగా తమిళనాడు అసెంబ్లీ తొలి సమావేశం వేళ... జాతీయగీతం ఆలపించలేదన్న కారణంతో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించకుండానే వెళ్లిపోయారు. దాంతో, రాజ్ భవన్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు మరింత ముదిరాయి.

# రేణిగుంట ఎయిర్ పోర్టులో చంద్రబాబును కలిసిన టీటీడీ ఛైర్మన్... పలు సూచనలు చేసిన సీఎం

### తిరుపతి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

### ఎయిర్ పోర్టులో సీఎంకు స్వాగతం పలికిన బీఆర్ నాయుడు తదితరులు


### టీటీడీలోని అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్న చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తిరుపతి జిల్లాలో పర్యటించారు. రేణిగుంట విమానాశ్రయంలో సీఎం చంద్రబాబును టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కలిశారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన అనంతరం... ఆయనతో పలు అంశాలపై చర్చించారు. ఇటీవల తిరుపతిలో టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో

మరణించిన భక్తుల కుటుంబాలకు, క్షతగాత్రులకు పరిహారం అందించేందుకు పాలకమండలి సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశామని చంద్రబాబుకు వివరించారు. బాధితులకు పరిహారం అందిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి పలు సూచనలు చేశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. టీటీడీలోని అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని బీఆర్ నాయుడికి ప్రత్యేకంగా సూచించారు.

# యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద






**కావలి పెన్ పవర్ జనవరి 12**

రెడ్ క్రాస్ లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద యువతకు సదా ఆదర్శప్రాయుడని రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, వివేకానంద తన ఉత్సాహభరితమైన ప్రసంగాలతో యువతను స్ఫూర్తి చేసి, దేశభక్తి, ఆత్మవిశ్వాసం మరియు సాధన శక్తిని పెంపొందించారని, భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసి, యువతను జాతీయ అభ్యున్నతి కోసం కృషి చేయాలని ప్రోత్సహించారని పేర్కొన్నారు. యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానందుడు, ఆయన ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వివరించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, జాతీయ యువజన దినోత్సవాలను వారం రోజుల పాటు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా కావలి, జలదంకి మండలాలలోని పలు గ్రామాలలో రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్థామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఏవి హనుమకుమార్, పి లోకేశ్వర రెడ్డి, పి సాయికుమార్, బియస్ ప్రసాద్, యన్ సుభాష్, గాదిరెడ్డి మురళి కృష్ణ, రోటరీ క్లబ్ కార్యదర్శి మొగల్ సలీం బేగ్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# శ్రీకృష్ణ దేవరాయల కాపు సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ..



**పెద్ద దోర్నాల , పెన్ పవర్ జనవరి 13:**

మండల కేంద్రం పెద్ద స్థానిక శివ సదన్ ప్రాంగణము ఆదివారం మండల కాపు సంఘం నాయకులచే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించారు. మండల గౌరవాధ్యక్షులు వేమా దాసయ్య మరియు మండల కాపు సంఘం అధ్యక్షులు కమ్మ వెంకటేశ్వర్లు( పెద్దపండు) ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సంఘ గౌరవఅధ్యక్షులు వేమా దాసయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములుగా క్యాలెండర్ ను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కాపు సంఘం ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని అదేవిధంగా మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం వెళ్లు యాత్రికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల అన్నింటికీ సంఘంలోని ప్రతి ఒక్కరు తమ యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు జయప్రకాష్ నాయుడు సుబ్బారావు కేతి ఆంజనేయులు రామి శెట్టి కిష్టయ్య చల్లా సుబ్బారావు చల్ల గిరి గుర్రాల ప్రసాద్ అల్లూరి శ్రీనివాసులు తదితర మండలంలోని అన్ని గ్రామాల కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 12**

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా;అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి స్వామి వివేకానందకి ఉంది అన్నారు. అలానే గురువు పేరు మీద ;రామకృష్ణ మఠం;స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారు అన్నారు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించారని, అతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1984;ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా ప్రకటించిందని అన్నారు. అనంతరం అర్బన్ కాలనీలో రోడ్డు మీదకి వచ్చిన చెట్లని తొలగించి గుంతలకి మట్టి పోసి పూర్చడం జరిగింది. కార్యక్రమంలో కనిగిరి పట్టణ అధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కు వెంకటరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ వద్దిపాటి, సీనియర్ నాయకులు మస్తానయ్య , నవీన్ బోగ్గవరపు, బీసీ నాయకులు చెన్నకేశవలు, జజుల మధు, హరి, చంద్ర కొత్తపల్లి, బాల చెన్నయ్య, బీ.జె.వై యమ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ మహిళను హత్య చేయడానికి ప్రయత్నించిన కేసు

## డి.ఎస్.పి యు నాగరాజు విలేకరుల సమావేశం



**మార్కాపురం పెన్ పవర్ జనవరి 12**

మార్కాపురం మండలం కే కొత్తపల్లి గ్రామ సమీపంలో ఈనెల తొమ్మిదో తేదీ రాత్రి అనుమానం రాకుండా ఓ మహిళను హత్య చేయడానికి ప్రయత్నించిన కేసును చేదించినట్లు డి.ఎస్.పి యు నాగరాజు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మార్కాపురం మండలం కే కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈర్నపాటి పెద్ద వెంకటేశ్వర్లు కు మార్కాపురానికి చెందిన సుబ్బలక్షమ్మతో సుమారు 30 సంవత్సరాల క్రితం వివాహమైనట్లు తెలిపారు. అయితే 20 సంవత్సరాల క్రితం కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటనారాయణ అనే వ్యక్తితో సుబ్బ లక్ష్మమ్మ అక్రమ సంబంధం జరుపుతుందని అనుమానంతో భర్త పెద్ద వెంకటేశ్వర్లు మరో ఇద్దరితో కలిసి వెంకటనారాయణను గొడ్డెళ్లతో నరికి చంపి సుమారు 9 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి 2019 సంవత్సరంలో జైలు నుంచి బయటకు విడుదలైనట్టు తెలిపారు. ఆ తర్వాత సుబ్బ లక్ష్మమ్మ పద్ధతి మార్చుకోకుండా ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకొని కుటుంబ పరువు తీస్తుందని ఆస్తి విషయంలో గొడవ ఫర్ తో కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తుందనే కారణంతో ఆమె భర్త పెద్ద వెంకటేశ్వర్లు అతని ఇద్దరు తమ్ముళ్లు చిన్న వెంకటేశ్వర్లు మరియు వెంకటరమణయ్య ఆమెను చంపాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. వారి నిర్ణయం మేరకు ఈనెల తొమ్మిదో తేదీ సుబ్బ లక్ష్మమ్మ మరియు ఆమె మనవరాలు రాధ స్కూటీపై వస్తుండగా చిన్న వెంకటేశ్వర్లు వెంకట రమణయ్య కు చెందిన టిప్పర్ లారీ తో ఢీకొట్టిచ్చినట్లు తెలిపారు. దీంతో స్పాట్ లో మనవరాలు రాధా అక్కడికక్కడే మృతి చెందగా కింద పడి కదులుతున్న సుబ్బ లక్ష్మమ్మను చిన్న వెంకటేశ్వర్లు టిప్పర్ దిగి కర్ర తీసుకొని ఆమెపై హత్యా ప్రయత్నం చేయబోతుండగా ఆ రోడ్డులో జనాలు రావడంతో చిన్న వెంకటేశ్వర్లు అక్కడి నుండి పారిపోయినట్లు డిఎస్పి తెలిపారు. హత్య కేసులో దొరికిన చేదించి ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన మార్కాపురం డిఎస్పి నాగరాజు సీఐ సుబ్బారావు రూరల్ ఎస్సై అంకమ్మరావు మరియు సిబ్బందిని ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలియజేశారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు





**కావలి పెన్ పవర్ జనవరి 12**

వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం బిజెపి నాయకులు అమర సుబ్బారావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కూడలి నందుగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అమర మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తి ప్రదాత భారతదేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ప్రపంచానికి భారతదేశ ఔన్నత్యాన్ని, హైందవ విధానాన్ని చాటిచెప్పిన మహనీయుడు అని తెలిపారు. స్వామి వివేకానంద 1863 వ సంవత్సరం జనవరి 12వ తేదీన కోల్కత్తాలో జన్మించారు. ఈ దేశ యువతపై పూర్తి విశ్వాసం కలిగి ఉన్న మహనీయుడు యువత తమ కృషి అంకితభావం ఆధ్యాత్మికత బలం ద్వారా భారత దేశ విధిని మార్చగలరని ఆయన దూరంగా విశ్వసించారు. స్వామి వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మంద కిరణ్, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు బ్రహ్మానందం ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, వింత రంగారెడ్డి ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కొండవీటి జ్యోతిర్మయిచే అన్నమయ్య సంకీర్తనల ఆలాపన

**- ఒంగోలు మినీ స్టేడియంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం**

**- ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ దంపతుల వెల్లడి**




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

ప్రముఖ గాయని ఆధ్యాత్మిక వేత్త గురు కొండవీటి జ్యోతిర్మయిచే ఒంగోలు మినీ స్టేడియంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు అన్నమయ్య సంకీర్తనల ఆలాపన కార్యక్రమాన్ని డి జె ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఒంగోలు శాసన సభ్యులు.. టి డి పి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్, నాగసత్య లత దంపతులు వెల్లడించారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉద్యోగులకు మేలు చేసేందుకు ప్రభుత్వం కృషి - రాష్ట్ర మంత్రి డా.డోలా




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేందుకు కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రభుత్వం పోలీసు ఉద్యోగులకు జిపిఎఫ్, సిపిఎస్, సరెండర్ లీవుల బకాయిలు చెల్లించినందుకు గాను ఆదివారం నాడు తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పలువురు పోలీసు ఉద్యోగులు కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలా కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు చెల్లించేందుకు రూ.6,700 కోట్లు విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఉద్యోగులు ఏ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి డోలా సూచించారు.

# ఎంపీ మాగుంట సంక్రాంతి శుభాకాంక్షలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

జిల్లా ప్రజలు భోగి మంటలతో, ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ ఒంగోలు లోక్‌సభ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి భోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయాధారితమైన మన దేశంలో దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ %--% సాంప్రదాయాలకు %--% శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని ప్రకటనలో తెలిపారు.

# గుడ్లూరులో అట్టహాసంగా సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభం

**గుడ్లూరులో అట్టహాసంగా సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభంక్రికెట్ పోటీలో పాల్గొననున్న 32 జట్లు.**

**విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతియ బహుమతులు.**

**వీక్షకులతో కళకళ లాడిన ఎంఎస్ఆర్ కాలేజీ మైదానం.**







**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 12:**

పండుగలలో సాంప్రదాయ, ఎంతో విశిష్టత మరియు అత్యంత ప్రాముఖ్యత కలిగిన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన గుడ్లూరులోని ఎంఎస్ఆర్ కాలేజీ క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోకూరి సీతారామయ్య, కర్పూరపు అశోక్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభమవ్వగా, తొలిరోజు ఆటలు ఎంతో ఉత్కంఠతనడుమ రసవత్తరంగా సాగాయి. సంక్రాంతి సెలవులు కావడంతో అధిక సంఖ్యలో యువకులు, క్రీడా అభిమానులు క్రికెట్ ఆటలను వీక్షించారు. దీనితో క్రీడా మైదానం వీక్షకులతో కళకళ లాడింది. ఈ క్రికెట్ క్రీడలు ఈ నెల 17వ తేదీ వరకు జరుగనుండగా, మొత్తం 32 జట్లు పాల్గొని, తమ అదృష్టాన్ని పరీక్షించుకొని, క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని ఇవ్వనున్నాయి. తొలిరోజు చేవూరు-మోచర్ల, తెట్టు-రావూరు, రాజుపాలెం-చెంచిరెడ్డిపాళెం, దారకంపాడు-చేవూరు-2, కొత్తపేట-తెట్టు-2 జట్లు పాల్గొన్నాయి. క్రీడాకారులకు, వీక్షకులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు తదితర ఏర్పాట్లను కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. క్రీడా విజేతలుగా నిలిచే తొలి మూడు జట్లకు బహుమతులు, పారితోషకం కూడా అందివ్వనున్నారు. ప్రధమ బహుమతిగా రూ:15,000/-లు, ద్వితీయ జట్టుకు రూ:10,000/-లు, తృతీయ స్థానంలో నిలిచే జట్టుకు రూ:7000/- ప్రైజ్ మనీగా ఇవ్వనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. విజేతగా నిలిచిన జట్టులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారునికి ఇచ్చే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సీనియర్ క్రీడాకారులు తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారులు మాట్లాడుతూ ఈ క్రికెట్ క్రీడలు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని,; మానవ సంబంధాల్లో క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. పోటీలను స్నేహపూర్వక వాతావరణంలో పూర్తి చేసుకొని ప్రతి ఒక్కరూ ప్రతిభ కనబరచాలని సూచించారు.

## నేడు శ్రీగిరిలో అచ్చ తెలుగు అవధాని శ్యామలానంద ప్రసాద్ చే ప్రవచనం

## - 13 నుండి 15 వరకు శ్రీగిరిలో ధనుర్మాస విశేష ఉత్సవాలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస విశేష ఉత్సవాలను ఈ నెల 13 నుండి 15 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు.. ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు. 13 వ తేదీ సోమవారం సాయంత్రం 6.30 లకు శ్రీవారి శేష వాహన సేవ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.. అచ్చ తెలుగు అవధాని .. అవధాన కళా సరస్వతి డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ధనుర్మాస వైభవం అనే అంశం పై ఉపన్యసిస్తారని వివరించారు. దేశ విదేశాలలో 500 కు పైగా అవధానాలతో పాటు ఏక దిన సంపూర్ణ సంస్కృతాంధ్ర శతావధానం నిర్వహించిన ఘనత.. అచ్చ తెలుగు అవధానమనే వినూత్న ప్రక్రియను సృష్టి చేసి 50 కి పైగా ప్రదర్శనలు ఇచ్చిన కీర్తి ఖ్యాతి కూడా శ్యామలానంద ప్రసాద్ కు దక్కుతుందని పేర్కొన్నారు. విశ్రాంత సంస్కృత అధ్యాపకులు బహు గ్రంథకర్త తొలి అచ్చ తెలుగు అవధాని కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రత్యక్ష శిష్యులు అయిన డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ సోమవారం సాయంత్రం శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస వైభవం అనే అంశం పై జరిపే ప్రవచన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. అలాగే ఈ నెల 14 వ తేదీ మంగళ వారం సాయంత్రం 6.30 లకు శ్రీవారి ఊంజల సేవ సందర్భంగా ప్రముఖ గాయకులు.. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ... 15 వ తేదీ బుధ వారం సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం.. స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# అపార్ట్మెంట్ వాచ్మెన్ వేతనాలు పెంచాలి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

ఒంగోలు నగర అపార్ట్మెంట్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చందలూరు శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం జరిగినది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో దాదాపు 500 అపార్ట్మెంట్లు ఉన్నాయని, వాటిలో చిన్నపాటి గదుల్లో వాచ్మెన్ లు ఉంటున్నామని, జీతాలు కూడా అర కోరగా ఉన్నాయని అన్నారు. అపార్ట్మెంట్లలో ఇంటి పని వార్లకు కూడా వేతనాలు పెంచాలని, సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలని, 50 సంవత్సరాల నుండి ప్రతి రజక వృత్తిదారునికి అపార్ట్మెంట్ వాచ్మెన్ లకి పెన్షన్ మంజూరు చేయాలని, ఇస్త్రీదార్లకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని, బీసీ కార్పొరేషన్ సబ్సిడీరుణాల లబ్ధిదారుల జాబితా పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి రాయల మాలకొండయ్య, రజక వృత్తిదారుల సంఘం అధ్యక్ష , ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శులు, అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు టంగుటూరి రాము, చీమకుర్తి కోటేశ్వరరావు ,డాక్టర్ కృష్ణయ్య, చిట్యాల కొండయ్య, యోగమ్మ ,పోలయ్య ,వెంకటనారాయణ, కళ్ల గుంట శ్రీను, డాన్ శీను, నాయక్, నాగేశ్వరరావు, సాంబయ్య, శోభనబాబు, ప్రసాదు , ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల వసతి గృహాలకు ప్రారంభోత్సవం

**ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పశు జంతువుల వసతి గృహాలు.**

**నిర్మాణాలు పూర్తయిన 12 షెడ్లకు ప్రారంభోత్సవం.**





**కొమరోలు పెన్ పవర్ జనవరి 12.**

కొమరోలు మండలంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 12 పశువుల జంతువుల వసతి గృహాలకు (షెడ్లకు) ఆదివారం ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభోత్సవం చేశారు ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు 25 పశువుల జంతువుల షెడ్లు మంజూరయ్యాయి. వాటికి సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభోత్సవం చేసి పశువులు జంతువులతో గృహప్రవేశం చేయించారని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ నెల 11వ తేదీ నాటికి కొమరోలు మండలంలో 12 క్యాటిల్ షెడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి .ఆ సందర్భంగా ఆదివారం సదరు 12 క్యాటిల్ షెడ్ల కు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ,తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ,మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కొమరోలు మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి తోపాటు పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ముఖ్య అతిథులుగా పాల్గొని ,పశువుల, జంతువుల వసతి గృహాలకు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు ,పశువుల కూడా తగిన వసతి సౌకర్యాలు కల్పించాలని ఆశయంతో ప్రభుత్వము ఉపాధి హామీ పథకం ద్వారా క్యాటిల్ షెడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందని, అందువల్ల పశువులు జంతువుల పోషకులు షెడ్లను నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఆ సందర్భంగా నల్లగుంట్లలో ఒకటి, దద్దవాడలో రెండు ,తాటిచెర్లలో ఒకటి, కొమరోలులో నాలుగు , బ్రాహ్మణపల్లి లో ఒకటి, ముక్తాపురంలో ఒకటి ఇడమ కళ్ళు లో ఒకటి ,బాదినేనిపల్లిలో ఒకటి క్యాటిల్ షెడ్లు నిర్మాణాలు పూర్తికాగా వాటికీ ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఈసీ కోటిరెడ్డి, టి ఏ లు శ్రీనివాసులు, లక్ష్మీరెడ్డి బాలిరెడ్డి బి ఎఫ్ టి నాగన్న తో పాటు పశుపోషకులు, జంతు పోషకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**






**పొదిలి, పెన్ పవర్ జనవరి 12**

సంక్రాంతి పండుగ సందర్భంగా తమ సర్కిల్ పరిధిలో కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఆదివారం నాడు ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచే విధంగా సాంప్రదాయ బద్ధమైన క్రీడలు, నిర్వహించుకోవాలని ఆయన సూచించారు కబడ్డీ, వాలీబాల్, షటిల్, ఫుట్ బాల్, క్రికెట్ లాంటి ఆటలు నిర్వహించు కుంటే బాగుంటుందన్నారు అంతే తప్ప సంక్రాంతి పండుగను అడ్డం పెట్టుకొని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, అటువంటి వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని సి ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన కోరారు కోడిపందాలు కోడిపందాలు, జూదాలు నిర్వహించకుండా అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని సి ఐ వెంకటేశ్వర్లు చెప్పారు

# నెల్లూరు క్రైస్తవ పీఠాధిపతి పిల్లి ఆంథోని రాజుకు స్వాగతం

**సాయిబాబా ఆలయం వద్ద నుంచి ఆర్సిఎం చర్చి వరకు మేళ తాళాలతో భారీ ర్యాలీ.**

**అడుగడుగునా కోలాటాలు, నృత్య ప్రదర్శన -అరగంట పాటు నిలిచిపోయిన వాహనాలు.**

**ట్రాఫిక్ కు అలిగిన తీవ్ర అంతరాయం.**







**కొమరోలు పెన్ పవర్ జనవరి 12**

ఆదివారం కొమరోలు కు వచ్చిన నెల్లూరు క్రైస్తవ పీఠాధిపతులు పిల్లి ఆంథోనీ రాజుకు మండలంలోని క్రైస్తవులు ఘన స్వాగతం పలికారు. ఆయన రాకను పురస్కరించుకొని కొమరోలు గ్రామం వెలుపలగల సాయిబాబా ఆలయం వద్ద ఆందోని రాజుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ప్రత్యేక వాహన రథంపై ఆశీనులు చేసి ఆర్.సి.యం చర్చి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు .ర్యాలీలో వందల సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు, పిల్లలు పాల్గొన్నారు. దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ కోలాట ప్రదర్శనలు చేస్తూ నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు . సదరు ర్యాలీ కార్యక్రమం దాదాపు గంట పాటు సాగింది .దీనితో ఇటు మార్కాపురం వైపు నుంచి నుంచి కడప జిల్లా వైపు వెళుతున్న అన్ని రకాల వాహనాలు అలాగే కడప జిల్లా వైపు నుంచి మార్కాపురం వైపు వెళుతున్న వాహనాలన్నీ రోడ్డుపై బారులు తీరి నిలిచిపోయాయి. దీనితో దాదాపు గంటకు పైగా ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. వాహనదారులు , ప్రయాణికులు కొమరోలు ఇబ్బందులకు అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించి వాహన రాకపోకలకు సౌకర్యం కల్పించారు. ఆర్ సి ఎం చేరుకున్న పీఠాధిపతులకు ఆర్సీఎం ఫాదర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆర్.సి.యం చర్చిలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమంలో నెల్లూరు క్రైస్తవ పీఠాధిపతులు ఆందోని రాజు పాల్గొని ఏసుప్రభువు జీవిత విశేషాలను, ఆయన చూపిన బాటను ,ఆశయాలను వివరిస్తూ అందరూ ప్రేమ, దయా కరుణ, పరోపకారం తదితర సద్గుణాలను అలవర్చుకోవాలని ,అనునిత్యం ఏసుప్రభువును ప్రార్థిస్తూ మంచి మార్గంలో నడవాలని ఉద్బోధించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండలంలోని నలుమూలల నుంచి తరలివచ్చిన క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**రిపోర్టర్ ఒంగోలు సిటీ, పెన్ పవర్ జనవరి 12**

ఆదివారం సాయంత్రం జిఎంఆర్ మదనపల్లె ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ 2025 క్యాలెండర్ ను ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ లో జిల్లా కన్వీనర్ డాక్టర్ కే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు జిఎంఆర్ సొసైటీ సలహాదారు బేతాళ శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రమేష్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ కరవది సుబ్బారావు, జిల్లా సభ్యులు కోటి, రమణయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.




# యువతకు స్ఫూర్తిప్రదాత.. స్వామి వివేకానంద

### దేశ ఔన్నత్యంను విశ్వ వ్యాప్తంచేసిన చైతన్య మూర్తి.. "వివేకానంద"

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 12**

నా దేశానికి ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం గల యువతీ యువకులు కావాలి,యువశక్తి పైనే ఒక దేశం యొక్క భవిష్యత్ ఆధారపడి ఉంటుందని ఎల్లప్పుడూ తన ప్రసంగాల్లో స్వామి వివేకానంద అంటుంటారని జన విజ్ఞానవేధిక రాష్ట్ర నాయకులు ప్ స్వరూప రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జనవిజ్ఞానవేధిక పై జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు 1893లో చికాగోలో జరిగిన అంతర్జాతీయ సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం అందరి దృష్టిని ఆకర్షించిందని. నా ప్రియమైన అమెరికా సోదరీ సోదరులారా అని ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతీయ ధర్మం అన్ని మతాల్ని అంగీకరిస్తుందని,గౌరవిస్తుందనీ,నా మతమే గొప్పదని అనుకునేవారు బావిలో కప్ప వంటివారని ఆయన తెలిపారు.నా మతమే గొప్పదని ఎవరూ భావించరాదని స్వామిజీ తెలిపారు. స్వామిజీ అసలు పేరు నరేంద్రనాథ్ దత్.రామకృష్ణ పరమహంస శిష్యరికంలో ఆయన వివేకానందాగా మారారన్నారు.ఆయన అనేక పుస్తకాలు చదివారు.సైన్స్ పరిశోధనలని ఆయన స్వాగతించారని.ఛార్లెస్ డార్విన్ జీవపరిణామంపై రచించిన పుస్తకాలు చదివారు.ముందు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టు.తర్వాతే వేదం చెప్పు అన్నారు.వ్యాయామం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు.ఫుట్ బాల్ ఆడటం ద్వారా కూడా మోక్షమ్ పొందవచ్చన్నారు.బుద్ధుని






బోధనలు ఆచరణీయమన్నారు.ఆయన పిలుపుతో మార్గరెట్ నోబుల్ వంటి విదేశీ మహిళలు రామకృష్ణ మిషన్ లో సేవలందించారనిపేర్కొన్నారు. భారతదేశంలో రెండు విషయాలలో మార్పులు రావాలని పిలుపునిచ్చారు. ఒకటి మహిళా సాధికారత,రెండవది పేదరికాన్ని నిర్మూలన చేయడం.ఏ దేశంలో అయితే స్త్రీ గౌరవించపడుతుందో ఆ దేశం ఉన్నత స్థితి పొందుతుందని.ముందు పేదవారి ఆకలి తీరాలి.వారికి విద్య అందాలి.వారికి జీవనోపాధి కల్పించాలి అని ఆయన బోధించారన్నారు. వివేకానంద సమకాలీన భారతదేశంలో సంఘ సంస్కర్తలలో ఒకరిగా, ఆధునిక భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా పరిగణించబడ్డారు . మహాత్మా గాంధీ వివేకానంద రచనలను చదివిన తరువాత, అతని దేశం పట్ల అతని ప్రేమ వెయ్యి రెట్లు పెరిగిందని చెప్పారు. భారతదేశం గురించి తెలుసుకోవడానికి వివేకానంద రచనలను అధ్యయనం చేయాలని రవీంద్రనాథ్ ఠాగూర్ సూచించారని. భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడు సుభాష్ చంద్రబోస్ వివేకానందను తన ఆధ్యాత్మిక గురువుగా భావించారన్నారు.నేటి యువత కూడా ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని.నాడే కాదు ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారన్నారు.

## స్వామి వివేకానంద జయంతిలో పాల్గొన్న పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 12**

గిద్దలూరు పట్టణంలోని రామకృష్ణ మఠంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద అడుగుజాడలు ఆయన ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటిన వారందరికీ ప్రవీణ్ కుమార్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరెడ్డి,జి.రవీంద్రనాథ్ రెడ్డి,నారాయణరెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు...

### జెడ్పీటీసీ ఇంటూరి భారతి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జనవరి 12**

మండల ప్రజలందరూ భోగిమంటలతో, ముత్యాల ముగ్గులతో ఆటపాటలతో, కంమని కనుమ పండుగలను మూడు రోజులు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ జెడ్పీటీసీ ఇంటూరి భారతి, హరిబాబు భోగి , సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోగ భాగ్యాలనిచ్చే భోగి పండుగను, సరదాలు తెచ్చే సంక్రాంతిని మరియు కమ్మని కనుమ పండుగలను బంధు మిత్రులతో కొద్ది పాటి జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. భగవంతుడు శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దయవల్ల మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలు కలిగి, ఆయురారోగ్యాలతో కూడిన జీవితాన్ని ఆనందంగా గడపాలని తెలిపారు. అలాగే రైతులు అందరూ మంచి సిరిసంపదలతో తూలతూగాలని వారు అన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో హద్దు మీరితే చర్యలు తప్పవు

### మర్రిపూడి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు

**పొదిలి, పెన్ పవర్ జనవరి 12**



సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎటువంటి కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మర్రిపూడి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు హెచ్చరించారు ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు అంతే తప్ప సంక్రాంతి పండుగను ఆసరాగా తీసుకొని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, అటువంటి వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఎస్ ఐ రమేష్ బాబు హెచ్చరించారు.

# పొదిలిలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు








**పొదిలి, పెన్ పవర్ జనవరి 12**

పొదిలిలో ఆదివారం నాడు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి పట్టణ శివారులోని ఎస్ వి గార్డెన్ లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి మహిళల ముగ్గుల పోటీలు, సాంప్రదాయ బద్ధమైన కోలాట ప్రదర్శనలు, సంగీత విభావరి లాంటి కార్యక్రమా లు ప్రజలను ఎంతో ఉత్తేజపరిచాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు తెలుగు సంస్కృతి కి మారుపేరుగా నిలుస్తున్న సంక్రాంతి పండుగను ఎంతో అట్టహాసంగా నిర్వహించినందుకు మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యుల కు సి ఐ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు ముందుగా విశ్రాంత ఉపాధ్యాయులు ఏ వీరారెడ్డి ముగ్గుల పోటీలను లాంఛనంగా ప్రారంభించారు అలాగే మానవతా స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్ వనజాక్షి ఆధ్వర్యంలో ప్రదర్శించిన కోలాటం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది ముగ్గుల పోటీల్లో, ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళా విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, కే వెంకట సుబ్బారెడ్డి, కే ఎల్లమందరెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు, సామంతపూడి నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, బండి అశోక్, సోమిశెట్టి చిరంజీవి, జి సి సుబ్బారావు, మేడ నరసింహారావు, వినోద్ రాజ్, సుమంత్, బీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంధుగుల నారాయణరెడ్డి సార్‌కు శోక తప్త హృదయాలతో కన్నీటి వీడ్కోలు

### కన్నీటి వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు.









**కొమరోలు పెన్ పవర్ జనవరి 12.**

అనారోగ్యానికి గురై కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూసిన ఎస్ బి ఎన్ ఆర్ ఎం విద్యాసంస్థల అధినేత, ఏయిడెడ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ల సంఘం రాష్ట్ర శాఖ కార్యదర్శి బంధుగుల నారాయణరెడ్డి కి ఆదివారం కుటుంబ సభ్యులు బంధు మిత్రులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు శోక తప్త హృదయాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. కొమరోలు మండలంలో ఏడు ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వహిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యాదాతగా, నిరుద్యోగులకు ఉద్యోగ ప్రదాతగా పేరు ప్రఖ్యాతులు పొందిన కొమరోలు మండలం గోపానిపల్లి కు చెందిన బంధువుల నారాయణరెడ్డి గత నెల 28వ తేదీ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను కర్నూల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఈనెల 11వ తేదీ శనివారం కన్నుమూశారు. నారాయణ రెడ్డి సార్ పార్థివ దేహాన్ని శనివారం రాత్రి స్వగ్రామమైన గోపానిపల్లెకు చేర్చారు. అప్పటివరకు ఆయన పార్థివ దేహం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ఉపాధ్యాయులు విశ్రాంత ఉపాధ్యాయులు పార్థివ దేహాన్ని చూడగానే దుఃఖం కట్టలు తెంచుకున్నది. దీనితో ఆ ప్రాంతమంతా రోదనలతో నిండిపోయింది. ఆదివారం ఉదయం నుంచి దూర ప్రాంతాల నుంచి బంధు మిత్రులు వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. ఇక తన కుమారుడు లేడని తెలిసి నారాయణ రెడ్డి సార్ తండ్రి శతాధిక వృద్ధుడు వెంకటరెడ్డి తల్లడిల్లి పోయారు. భార్య నారాయణమ్మ, భర్త నారాయణరెడ్డి సార్ మృతదేహంపై పడి రోహిస్తున్న తీరు చూపరులను లను కంటతడి పెట్టించింది. చిన్నారులైన ముగ్గురు మనమళు తమ రెండు చేతులు జోడించి తాతయ్యకు నమస్కరించి వీడ్కోలు పలికారు .ఇక కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు తో పాటు పలువురు రాజకీయ నేతలు నారాయణ రెడ్డి సార్ పార్థీవ దేహం పై పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నారాయణ రెడ్డి సార్ ఇద్దరు కుమారులైన వెంకటసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి లకు ధైర్యం చెబుతూ తండ్రి ఆశయ సాధనలకు కృషి చేయాలని జడ్పిటిసి వెంకట నాయుడు కోరారు .ఎస్బిఎన్ఆర్ఎం విద్యాసంస్థల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ,ఆ సంస్థలకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రామస్తులు ,విద్యార్థులు, అభిమానులు నారాయణరెడ్డి సార్ క నివాళులర్పించి అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో నారాయణరెడ్డి సార్ పార్థివ దేహాన్ని ఏర్పాటు చేసి అంతిమయాత్ర నిర్వహించారు .ఆ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు జోహార్ నారాయణరెడ్డి సార్ అంటూ నినాదాలు చేశారు. గ్రామం వెలుపలి సాంప్రదాయపద్ధంగా పెద్ద కుమారుడు వెంకటసుబ్బారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో భార్య నారాయణమ్మ, పెద్ద కోడలు రేవతి, చిన్న కుమారుడు వెంకటరెడ్డి ,చిన్న కోడలు ,ముగ్గురు మనుమళ్లు, ఇద్దరు సోదరీమణులు, వారి భర్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ స్పృహను గ్రామస్థాయికి తీసుకెళ్లాలి..

### శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి..



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 12**

శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో సైన్సును విస్తృతంగా ప్రచారం చేస్తున్న జన విజ్ఞాన వేదిక కృషి అభినందనియమని గిద్దలూరు ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ముద్రించిన "సైన్స్ క్యాలెండర్ 2025" ఆవిష్కరణ సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిమాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోయి భూగోళం భవిష్యత్తు పెద్ద ప్రమాదంలో పడుతున్న నేటి తరుణంలో పర్యావరణ స్పృహను సామాన్య ప్రజానీకంలో కల్పించే కర్తవ్యాలను జనవిజ్ఞాన వేదిక నిర్వహించడం అభినందనీయమన్నారు . నిబద్ధత కార్యకర్తలు కలిగిన జన విజ్ఞాన వేదిక గ్రామ గ్రామాన పర్యావరణ చైతన్యాన్ని నింపే కార్యక్రమాలను విరివిగా చెయ్యాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి మాట్లాడుతూ భయం వల్ల మూఢ నమ్మకాలు ఏర్పడతాయని, మూఢనమ్మకాల వల్ల మూఢభక్తి కలుగుతుందని, మూఢభక్తి వల్ల మనిషి వివేక శూన్యుడు అవుతాడని, వివేక శూన్యమైన మనిషి మానసిక బానిసగా మారుతాడన్నారు. అనారోగ్యం ఉన్నచోట వైద్యంతోకూడిన శస్త్ర చికిత్స ఎంత అవసరమో, అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రచారము అంతే అవసరం అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచన శక్తిని రేకెత్తించే, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. ప్రశ్నించే తత్వవలనే మూఢనమ్మకాలను పారద్రోల వచ్చున్నారు ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ.విశ్వరూపం, ప్రైవేట్ పాఠశాలల యూనియన్ మాజీఅధ్యక్షులు కె. రామిరెడ్డి, యుటిఎఫ్ నాయకులు రంగా రెడ్డి, ఎస్ జయచంద్రారెడ్డి జన విజ్ఞాన వేదికనాయకులు ఏ.అల్లూరయ్య,బి.జయరాం రెడ్డి, ఈదుల వెంకట్రాంరెడ్డి, రమేష్, డి ఖాసిం, వి.శ్రీనివాసులు, జి.వెంకటేశ్వరరావు హర్ష వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 12**

సంక్రాంతి పండగను పురస్కరించుకొని గిద్దలూరు అర్బన్ పరిధిలో కోడి పందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా , సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయం క్రీడలు కబడ్డి, కోకో, బ్యాట్మెంటన్,వాలీబాల్, ఫుట్ బాల్, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే వీలున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణం పెంపొందిస్తాయన్నారు. ఎవరైనా అర్బన్ సర్కిల్ పరిధిలో కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సీఐ సురేష్ పేర్కొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బద్దెల

**కనిగిరి ఆర్సీఇంచార్జి. పెన్ పవర్ జనవరి 12**

కనిగిరి నియోజకవర్గ ప్రజలు భోగి మంటలతో, ముత్యాల ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ వైకాపా పార్టీ నాయకులు బద్దెల లక్ష్మణ్ రెడ్డి భోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయాధారితమైన మన దేశంలో దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు మన తెలుగు వారి సంస్కృతీ - సాంప్రదాయాలకు - శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. భోగి,సంక్రాంతి, కనుమ ఈ పండుగలు ప్రజలు ఆనందంగా జరుపుకోని సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## భోగి, సంక్రాంతి, కనుమ, మండల ప్రజలకు శుభాకాంక్షలు

**కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి**



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 12**

పెద్ద దోర్నాల మండల ప్రజలుకు భోగి. సంక్రాంతి. కనుమ. పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి భోగి,సంక్రాంతి, కనుమ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయాధారితమైన దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ సాంప్రదాయాలకు శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని ఆయన తెలిపారు. సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## స్కూల్ సెలవుల సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

**ప్రమాదలను నిరరించండి -సీఐ ఎం. భీమ నాయక్**



**పెన్ పవర్ పామూరు, జనవరి12**

పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని సీఐ ఎం భీమా నాయక్ సూచించారు. ఆదివారం పెన్ పవర్ రిపోర్టర్ తో ఆయన మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని, ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు. మైనర్ లను ద్విచక్ర వాహనాలు (బైక్) నడపమని చెప్పొద్దు. పిల్లలకు మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా చూడాలన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి. తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని సిఐ బీమా నాయక్ తెలిపారు.

## చంద్రన్న పాలనలో చిరునవ్వుల సంక్రాంతి

**కూటమిపాలనలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు**

**సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే "ఏలూరి"**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

చంద్రన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిరునవ్వుల సంక్రాంతిని జరుపుకుంటున్నారని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని ఎమ్మెల్యే "ఏలూరి సాంబశివరావు" ఆకాంక్షించారు. ప్రజలందరూ తెలుగుదనాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో అద్భుతమైన ప్రారంభాలకు నాంది పలకాలని, ప్రతీ కుటుంబంలో ఆనందం, ప్రేమ వెల్లివిరియాలన్నారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. కష్టాలను దహించే భోగి మంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లులు, చిన్నారుల చిరునవ్వులు,పిండి వంటల గుమగుమలు, బంధుమిత్రుల సందళ్లు, బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మకర సంక్రాంతి ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతీ ఇంటిని ఆనందంతో నింపాలని, ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని, ప్రజలు సిరి సంపదలతో తులతూగాలన్నారు.తెలుగు దనాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా, సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.



## అగ్రహారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుమంజన సేవ











**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

చీమకుర్తి; కాందూరి వారి అగ్రహారం లో వేంచేసి ఉన్న; శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవ తిరుమంజనం సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 16 నుండి ఈ నెల 14 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహోత్సహం సందర్భంగా;ఆదివారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి;దంపతులు ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి; స్థపన తిరుమంజన సేవ, ప్రత్యేక పూల అలంకారాలు,శ్రీ గోదాదేవి వ్రత మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, వంశపారంపర్య ధర్మ కర్తలు కాందురి రవి, ప్రవచన చార్యులు శ్రీమాన్ రామానుజాచార్యులు,అర్చక స్వాములు;శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణ కుంభంతో; స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు ఆలయంలో వెంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరా చార్యులు, ప్రవచన కర్త పంచాంగం రామానుజా చార్యులు,శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు,విష్వక్షేణ ఆరాధన, తోమాల సేవ,సహస్ర నామార్చన, తిరుప్పావై సేవా కాలం,పాశురం సమర్పణ శిద్దా రాఘవరావు దంపతులు అత్యంత; అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాలు అందచేసారు.ఆలయ జీర్ణోద్ధరణ ప్రధాన కైంకర్య పోషకులు శ్రీమతి శిద్దా హైమవతి గారు, శిద్దా వెంకటేశ్వరావు; దంపతులు శిద్దా హనుమంతరావు, దంపతులు,శిద్దా సూర్య ప్రకాశ రావు దంపతులు,శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా భరత్; దంపతులు,కొప్పరావురి ఉదయ్,శిద్దా సురేష్, శిద్దా బాలాజీ, శిద్దా వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.మారం వెంకా రెడ్డి,బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, కోట బాలకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## క్రీడలను అందరూ ఆదరించాలి

**పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**






**పొదిలి, పెన్ పవర్ జనవరి 12**

క్రీడలను అందరూ ఆదరించాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు కోరారు ఆదివారం నాడు పట్టణంలోని విశ్వశాంతి పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి షటిల్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం తో పాటు ఓర్పు, సహనం, పట్టుదల లాంటి మంచి లక్షణాలు అలవాడతాయన్నారు ప్రస్తుత సమాజంలో క్రీడల ప్రాధాన్యత మరింతగా పెరిగిందన్నారు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడే క్రీడల ను ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా షటిల్ ఆటల పోటీలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు అలాగే సెటిల్ ఆటల పోటీల నిర్వాహకులను ఈ సందర్భంగా సి.ఐ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేహ దారుఢ్యం తో పాటు ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు క్రీడల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందించగలరని వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా మక్కువ కలిగే విధంగా విద్యాసంస్థలు కృషి చేయాలన్నారు క్రీడల్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భాస్కర్ చెప్పారు అనంతరం షటిల్ పాటల పోటీల్లో గెలుపొందిన వారికి సిఐ వెంకటేశ్వర్లు, శ్రావణి వెంకటేశ్వర్లు, గునుపూడి గునుపూడి భాస్కర్ తదితరులు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆటల పోటీల నిర్వాహకులు తోపాటు విశ్వశాంతి విద్యాసంస్థ కరస్పాండెంట్ విజయకుమార్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత పట్టుదలతో విజయం తథ్యం

**హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్**





**టౌన్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

నిబద్ధత పట్టుదలతో విజయం సాధించడం తధ్యమని హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఏడు గుండ్లపాడు లోని హర్షిని విద్యాసంస్థలందు 30 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల ప్రారంభం ప్రారంభం నుండి చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రారంభం ముగ్గురు విద్యార్థులతో అయిందని తక్కువ మంది విద్యార్థులను నిరుత్సాహపడకుండా నిబద్ధత పట్టుదలతో అంచలంచెలుగా కళాశాల ను అభివృద్ధి చేసుకుంటూ వేల సంఖ్యలో విద్యార్థులకు విద్యను అందజేస్తున్నామన్నారు. ఉన్నత విద్యను కూడా పేదలకు అందుబాటులో ఉండే విధంగాసంస్థ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని కళాశాల ప్రారంభం నుండి ప్రస్తుతం విద్య లభిస్తున్న విద్యార్థులందరినీ ఒకరికి ఒకరు సహాయం చేసుకునే విధంగా బ్రాడ్కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హర్షిని విద్యాసంస్థల్లో పూర్తి చేసుకున్న విద్యార్థులు వేల సంఖ్యలో దేశ విదేశాలలో ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. ఈ బ్రాడ్కాస్టింగ్ ద్వారా సంస్థ ఏర్పాటు చేసిన వాట్సాప్ లో సహాయం కోసం చిన్న మెసేజ్ ఇచ్చినట్లయితే వారి అవసరాన్ని బట్టి బ్రాడ్ కాస్ట్ చేస్తే ఆ ప్రాంతంలో ఉండే పూర్వ విద్యార్థులు వారికి సహాయ సహకారాలు అందించడమే ఈ బ్రాడ్కాస్టింగ్ ఉద్దేశం అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మహిళా ఇంజనీరింగ్, ఎంసీఏ, ఎంబీఏ లను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఈ విద్య అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా రాజు మాస్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రవికుమార్ అంచలంచెలుగా అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేసి అన్ని వర్గాలకు మేలు చేకూరే విధంగా విద్యా సంస్థలు నిర్వహిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు కూడా ప్రారంభించాలని ఆకాంక్షించారు. 1994- 97 బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ రవికుమార్ ను ఆదర్శంగా తీసుకొని తాము కూడా ఉన్నత స్థాయికి ఎదిగామని ఆయనలోని పట్టుదల మాకు స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, జిఎం శివరాం, కళాశాల డీన్ దాడి ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్, నారాయణ భారీ సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ శాంతులతో విలసిల్లాలి

**ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

మన దేశంలో దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే శుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. మన తెలుగు వారి సంస్కృతీ - సాంప్రదాయాలకు - శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి అని వివరించారు. జిల్లా ప్రజలు భోగి మంటలతో, ముగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను మూడు రోజులు ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలకు భోగి - సంక్రాంతి - కనుమ పండుగ శుభాకాంక్షలను దామచర్ల తెలియ చేసారు.

## విశ్వ వికాస భారతి పోటీలకు విశేష స్పందన

**- విజేతలకు బహుమతుల ప్రదానం**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 12**

విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని సీతారామ పురంలో గల శర్మ కాలేజీ మైదానం వద్ద ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు ముగ్గుల పోటీలను, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ లాంటి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అదే విధంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను, కన్సోలేషన్ బహుమతులను అందించారు.. ఈ ఉత్సవాల్లో నగర మేయర్ గంగాడ సుజాత, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, వివిధ విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు. విజేతలకు అభినందనలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, జనవరి 12 : పెన్ పవర్ డెస్క్.:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సుపరిపాలనలో ఆకాంక్షిత జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లాలో.. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్నందుకు సంతోషంగా ఉందని.. ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలకు మరిన్ని శుభాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని... మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ,. సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని.. కనుమ కాంతులతో పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ... ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి, అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు. ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

## శ్రీవారి హుండీకే కన్నం పెట్టిన ఉద్యోగి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడనేది సామెత. కానీ, తిరుమల శ్రీవారి ఆలయ విజిలెన్స్ ఇంటి దొంగను పట్టుకుని శభాష్ అనిపించుకున్నారు. శ్రీవారి హుండీలోని 100 గ్రాముల బంగారు బిస్కెట్ ను దొంగిలించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్యను చాకచక్యంగా పట్టుకుని బంగారాన్ని రికవరీ చేశారు.

తిరుమల శ్రీవారి ఆలయం హుండీ దొంగతనం కలకలం రేపింది. ఆగ్రిగోస్ అనే సంస్థ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో ట్రాలీ డ్రైవరుగా పనిచేస్తున్న పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్ ను దొంగిలించి అడ్డంగా బుక్కయ్యాడు. శనివారం రాత్రి బంగారు బిస్కెట్ ను దొంగిలించిన పెంచలయ్య ట్రాలీ పైపులో బిస్కెట్ ను దాచాడు. విజిలెన్స్ తనిఖీల్లో పైపులో బంగారు బిస్కెట్ ఉందని పసిగట్టి వెంటనే అదుపులోకి తీసుకుని విచారించారు. ఆదివారం తిరుపతి పోలీసులకు అప్పగించడంతో నిందితుడిని అరెస్టు చేసి దొంగతనం కేసు నమోదు చేశారు.థర్డ్ పార్టీ ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పెంచలయ్య పనిచేస్తున్నాడు. పరకామణి వద్దకు ట్రాలీ ద్వారా హుండీలను తీసుకువెళ్లడం నిందితుడి విధి. శనివారం కూడా పరకామణి విధుల్లో ఉన్న నిందితుడు హుండీలను తీసుకువెళుతుండగా, విజిలెన్స్ తనిఖీ చేసింది. ట్రాలీ పైపులో బంగారు బిస్కెట్ ఉన్నట్లు గుర్తించింది. ఈ సంఘటనతో టీటీడీ అధికారులు ఉలిక్కిపడ్డారు. నిందితుడు ఒక్కటే ఈ నేరానికి పాల్పడ్డాడా? అతడికి ఎవరైనా సహకరించారా? అని పోలీసులు విచారిస్తున్నారు. ఇంతకుముందు ఇలాంటి దొంగతనాలు ఏమైనా చేశాడా? అని ఆరా తీస్తున్నారు.పరకామణి చుట్టుపక్కల చాలా నిఘా ఉంటుంది. సీసీ కెమెరాలతోపాటు విజిలెన్స్ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటారు. అలాంటి చోట ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేతివాటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడు ఒక్కడే ఇంతటి పని చేయగలడని ఎవరూ నమ్మడం లేదు. అతడికి సహకరించిన వారిని పట్టుకోవాలని శ్రీవారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తే కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకం తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాదానికి గురై.. గాయపడిన వారిని గంట వ్యవధిలో ఆసుపత్రికి తరలించే పెద్ద మనసున్న వారికి కేంద్రం ఒక ప్రోత్సాహకాన్ని అమలు చేస్తుంది. నిజానికి ఈ విషయం గురించి చాలామందికి తెలీదు. రోడ్డు మీద ప్రమాదానికి గురై.. తీవ్ర గాయాలైన వారిని అలానే రోడ్డు మీద వదిలేసే వారు.. లేదంటే వీడియోలు.. ఫోటోలు తీసే వారే తప్పించి.. వారికి అప్పుడు అవసరమైన సాయాన్ని అందించేవారు తక్కువ మంది ఉంటారు. కొందరికి అలా చేయాలన్న ఆలోచన ఉన్నప్పటికి.. పోలీసులు.. కేసులు అన్న భయంతో వెనకడుగు వేస్తుంటారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని గోల్డెన్ అవర్ (ప్రమాదం జరిగిన గంట లోపు) ఆసుపత్రికి తరలిస్తే బతికేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 108 అంబులెన్స్ సర్వీసు ఉన్నప్పటికీ.. ప్రమాదం జరిగిన వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తరలిస్తే.. ఆ వ్యక్తి ప్రాణాలు పోకుండా నిలిపే వీలుంది. ఈ నేపథ్యంలో అలా సాయం చేసే పెద్ద మనసున్న వారిని ప్రోత్సహించటంతో పాటు.. అలాంటి వారికి అనవసరమైన కేసులు.. న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకోకుండా ఉండేందుకు మూడేళ్ల క్రితం కేంద్రం ఒక పథకాన్ని తీసుకొచ్చింది. బ్యాడ్ లక్ ఏమంటే.. ఈ పథకంపై పెద్దగా ప్రచారం లేకపోవటంతో.. దీని గురించి ప్రజల్లో అవగాహన లేకుండా పోయింది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని రక్షించి.. ఆసుపత్రికి తరలించే వారిని గుర్తించి.. వారికి ప్రోత్సాహాకాన్ని అందించే ఈ పథకం పేరు.. “గుడ్ సమరిటన్”. ఈ పథకంలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తే.. ఈ పథకం కింద రూ.5వేల నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందిస్తారు. ఏడాది వ్యవధిలో ఎక్కువ మందిని కాపాడిన పది మందికి ఏటా రూ.లక్ష చొప్పున ప్రోత్సాహాన్ని అందిస్తారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకం 2026 మార్చి 31 వరకు అమల్లో ఉండనుంది.ప్రమాదం బారిన పడి..వారిని వెంటనే (గంట లోపు) ఆసుపత్రికి తరలించిన తర్వాత.. స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే.. స్టేషన్ అధికారిక లెటర్ ప్యాడ్ మీద ‘ప్రాణదాత’ అంటూ సేవ్ చేసిన వారి పేరు.. చిరునామాతో పాటు.. వారు చేసిన సాయాన్ని ధ్రువీకరిస్తూ లేఖ ఇస్తారు. ఆసుపత్రి వర్గాలు సైతం ప్రాణదాత వివరాల్ని ధ్రువీకరిస్తూ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిస్తాయి. అనంతరం పోలీసులు ఆ వివరాల్ని పరిశీలించి.. జిల్లాస్థాయి అప్రైజల్ కమిటీకి పంపుతారు.అక్కడి నుంచి ప్రాణదాతకు ప్రోత్సహం అందించాలని జిల్లా స్థాయి అప్రైజల్ కమిటీకి పంపుతారు. అక్కడి నుంచి ప్రాణదాతకు ప్రోత్సాహం అందించాలంటూ రాష్ట్ర రవాణా కమిషనర్ కు సిఫార్సు చేస్తారు. ఆపై.. సంబంధిత వ్యక్తికి రవాణా శాఖ అతడి బ్యాంక్ ఖాతాలో రూ.5వేలు జమ చేయటంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు. ఒక వ్యక్తి ఏడాదిలో గరిష్ఠంగా ఐదుసార్లు ఈ అవార్డు పొందే వీలుంది.ఇలా సాయం చేసే వారికి ఎలాంటి వేధింపులు.. నిర్బంధం లాంటి వాటి నుంచి గుడ్ సమరిటన్ చట్టం రక్షణ కల్పిస్తుంది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చిన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవచ్చు. వ్యక్తిగత వివరాల్ని సైతం ఇవ్వాల్సిన అవసరం లేదు. బాధితుడి చికిత్స కోసం ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఇలా ఆసుపత్రికి తీసుకెళ్లిన వారు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి ఉంటుందన్నది కూడా ఉత్త అపోహ మాత్రమే. అంబులెన్సుకు సమాచారం అందించి.. బాధితుల్ని ఆసుపత్రికి వెళ్లేలా చేసినా.. పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బంది ఉండదని పోలీసు ఉన్నతాధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మనం కూడా గుడ్ సమరిటన్ అవుదాం. దానికి ముందు.. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకూడదని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# పవన్ పోటీ స్టేట్మెంట్స్...అలెర్ట్ కావాల్సిందేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ఈసారి చంద్రబాబు ప్రభుత్వం అని ఎవరూ అనడం లేదు. ఆ మాటకు వస్తే ఎన్డీయే ప్రభుత్వం అని బాబు పదే పదే చెబుతున్నారు. దాని వెనక ఆయన మార్క్ వ్యూహాలు ఉన్నాయి. మరి ఆ వ్యూహాలతో పాటు ఇబ్బందులూ ఉన్నాయి. కూటమి అంటే మూడు పార్టీల కలయిక.మూడు పార్టీల అధినాయకత్వాలు వేరు. వారంతా టీడీపీ కూటమి అధినేత ప్రభుత్వ సారధి బాబు మాటలు వింటారా అంటే సంకీర్ణ ధర్మం అయితే పాటించాల్సి ఉంటుంది. మూడు కాదు పాతిక పార్టీలు కలసిన ప్రభుత్వాన్ని ఒకనాడు ఢిల్లీలో వాజ్ పేయ్ ప్రధానిగా నాయకత్వం వహించి నడిపారు. ఆనాడు కూడా ఏ ఒక్క పార్టీ స్వతంత్రించి ప్రధానికి భిన్నంగా విధాన ప్రకటన అయితే చేయలేదు.ఇక కేంద్రంలో ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం మరో రెండు పార్టీల బలం మీద ఆధారపడి పాలన చేస్తోంది. అయినా మోడీ పాలనలో ఏ మిత్ర పక్షమూ జోక్యం చేసుకోవడం లేదు, ఎవరూ కూడా సాహసించి సలహాలు అయితే ఇవ్వడంలేదు. కానీ ఏపీలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషి అయిన అనుకూల మీడియా అంటోంది.



ముఖ్యమంత్రికి పోటీగా ఉప ముఖ్యమంత్రి కూడా విధానపరమైన ప్రకటనలు చేస్తున్నారని దాంతో అధికారులు ఎవరి మాట వినాలో తెలియక గందరగోళం పడుతున్నారు అని అనుకూల మీడియా ఎత్తి చూపుతోంది. లేటెస్ట్ గా చూస్తే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు అక్కడికి వెళ్ళి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ బాధితులను కలసి ఓదార్చారు.అనంతరం టీటీడీ భవనంలో జరిగిన సంఘటన మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బాధ్యులైన వారిపై చర్యలు ఉంటాయని విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే సీఎం హెూదాలో బాబు ఇచ్చిన ప్రకటనకు భిన్నంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేరేగా ప్రకటనలు ఇచ్చారు. అసలు ఆయన వేరేగా పర్యటన చేశారు. వేరేగా మీడియా మీటింగ్ పెట్టారు. అలాగే బాధ్యులుగా టీటీడీ చైర్మన్, ఈవో జేఈవో లను ముందు పెట్టారు.ఇలా బాబు ఒకటి చెబితే పవన్ మరొకటి చెప్పారు. దీంతోనే చర్చ మొదలైంది. దానికే అనుకూల మీడియా పట్టుకుంది. నిజానికి ఉప ముఖ్యమంత్రి అని అంటున్నా రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి అన్నది లేదని ప్రత్యేక అధికారాలు అంతకంటే లేవని కూడా అంటోంది. పవన్ సైతం ఒక మంత్రి మాత్రమే అని పేర్కొంది. ముఖ్యమంత్రి వెంట మంత్రులు అంతా వెళ్ళారని పవన్ జనసేన అధినేత హెూదాలో ప్రత్యేకంగా బాధితులను పరామర్శ చేయవచ్చునని కానీ అదే సమయంలో ఆయన విధాన పరమైన ప్రకటనలు చేయడమ ఎందుకు అన్నట్లుగా ప్రశ్నించింది.

ఇది సంకీర్ణ ధర్మానికి ఇబ్బంది అవుతుందని కూడా పేర్కొంది. కూటమి ఐక్యంగా ఉండాలీ అంటే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఇద్దరూ చర్చించుకుని ఒకే మాట మీద ఉండాలని సూచించింది. ఈ విషయంలో పవన్ కొంత స్వతంత్రించి మాట్లాడుతున్న తీరు వల్ల ఫ్యూచర్ లో సమస్యలు వస్తాయని అంతిమంగా అది రాష్ట్రానికి నష్టం చేకూరుస్తుందని కూడా పేర్కొంది.మొత్తానికి చూస్తే పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్టేట్మెంట్స్ మీదనే అనుకూల మీడియా అలెర్ట్ చేసింది. నిజానికి అనుకూల మీడియా చెప్పినది అందరికీ తెలిసిందే. రాజ్యాంగం ప్రకారం ఉప ప్రధాని ఉప ముఖ్యమంత్రులు అని ఉండరు మంత్రిగానే వారు ప్రమాణం చేస్తారు. ఇక ప్రధాని ముఖ్యమంత్రి కే విశేష అధికారాలు ఉంటాయి. వారే కీలక ప్రకటనలు చేస్తారు. విధానపరమైన నిర్ణయాలను వారే తీసుకుంటారు.పవన్ మిత్ర పక్షంగా ఉన్నారు. ఆయన ఏమైనా ప్రభుత్వ లోపాలను చెప్పాలీ అంటే నాలుగు గోడల మధ్యనే వివరించవచ్చు అన్న సూచనలు వస్తున్నాయి. కానీ పవన్ మాత్రం గతంలో హెూం మంత్రిని విమర్శించిన సందర్భంలో కానీ ఇపుడు తిరుపతి తొక్కిసలాట ఘటన కానీ ఈ మధ్యలో కాకినాడ సీజ్ ది షిప్ ఉదంతాల్లో కానీ కొంత స్వేచ్ఛగానే వ్యవహరిస్తున్నారు. అయితే ఇవన్నీ కూటమి ప్రభుత్వం మీదనే ప్రభావం చూపిస్తాయన్నట్లుగా టీడీపీ అనుకూల మీడియా రాసుకొచ్చింది. మొత్తానికి ఒక విలువైన సూచనను కూటమి పెద్దలకు ఇస్తున్నట్లుగా ఇదంతా ఉంది. మరి దీనీ మీద ఎవరు ఎలా రెస్పాండ్ అవుతారో చూడాల్సి ఉంది.

# కార్చిచ్చుతో అమెరికాలో రాజకీయ రచ్చ

**హైదరాబాద్ పెన్ పవర్:** కష్టం వచ్చినప్పుడు చేయి.. చేయి కలపాలి. కష్టం నుంచి బయటకు వచ్చేందుకు ఉన్న అన్ని మార్గాలు అన్వేషించాలి. అవకాశం ఉన్న వనరుల్ని ఒక చోటుకు తీసుకొచ్చి సమస్యను పరిష్కరించే అంశం మీద ఫోకస్ చేయాలే తప్పించి.. గుడ్డు మీద ఈకలు పీకిన చందంగా.. దరిద్రపుగొట్టు రాజకీయాన్ని కష్ట సమయంలో తీసుకురాకూడదు. ఈ తీరు మన దేశ రాజకీయాల్లోనే కాదు.. అమెరికాలోనూ లేదన్న విషయం తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల్ని చూస్తే అర్థమవుతుంది.మనకు మాదిరే ఏదైనా విపత్తు విరుచుకుపడిన వేళలో.. ప్రజలకు చేయాల్సిన సహాయక చర్యలు.. ప్రభుత్వానికి అండగా నిలవటం.. చేయి చేయి కలపి.. సమస్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలి. కానీ.. అమెరికాలో ఇప్పుడు అందుకు భిన్నమైన వాతావరణం ఉంది. గడిచిన కొద్ది రోజులుగా అమెరికాలోని లాస్ ఏంజెలిస్ ను కమ్మేసిన కార్చిచ్చుతో జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఇప్పటివరకు ఉన్న అంచనాల ప్రకారం దగ్గర దగ్గర రూ.15 లక్షల కోట్లుగా చెబుతున్నారు. దీనికి తోడు వేలాది విలాసవంతమైన ఇళ్లు మంటల్లో కాలిపోగా.. వేలాది ఎకరాల విస్తీర్ణం అగ్నికి ఆహుతై.. ఇప్పుడా ప్రాంతం మొత్తం దుమ్ముధూళితో మసకబారిపోయిన పరిస్థితి.ఇదిలా ఉండగా.. ఇప్పుడు దరిద్రపుగొట్ట రాజకీయం ఎంట్రీ ఇచ్చింది. కార్చిచ్చు తీవ్రత పెరగానికి కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ కారణమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కాబోయే దేశాధ్యక్షుడు ట్రంప్. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసిన గావిన్ ఒక కౌంటర్ లేఖను విడుదల చేశారు. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్ని ట్రంప్ పర్యటించాలని.. బాధితుల్ని పరామర్శించాలన్నారు.

ఈ విషాదాన్ని రాజకీయం చేయొద్దన్న ఆయన.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయొద్దని ట్రంప్ కు చురకలు అంటించారు. ఆరేళ్ల క్రితం ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ తరహా ఘటన చోటు చేసుకుందని.. అప్పట్లో ఆయన పరామర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. కాలిఫోర్నియా కష్టంలో ఉంటే.. రాజకీయం చేయటం సరికాదన్నారు. కార్చిచ్చు వేళ.. బైడెన్ సైతం సత్వరమే స్పందించారన్నారు. అయినప్పటికి ట్రంప్ మాత్రం తన నోటికి పని చెప్పటం మాత్రం ఆపట్లేదు. కాలిఫోర్నియా గవర్నర్ డెమొక్రటిక్ కాగా.. ట్రంప్ రిపబ్లికన్ అన్న విషయం తెలిసిందే.



దీంతో.. తన రాజకీయ ప్రత్యర్థిని ఇరుకున పడేలా ట్రంప్ తన నోటికి పని చెబుతున్నారు. దీనికి తగ్గట్లే ట్రంప్ తాజా వ్యాఖ్యలు ఉండటం గమనార్హం. వైట్ హౌజ్ నుంచి బైడెన్ వెళ్లిపోయే ముందు.. తనకు మిగిల్చింది కాలిఫోర్నియా కార్చిచ్చు అంటూ నోరు పారేసుకున్నారు ట్రంప్. ఇదిలా ఉంటే..కార్చిచ్చు నేపథ్యంలో కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ తో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫోన్ లో మాట్లాడారు. అమెరికా కెనడాలు ఇరుగుపొరుగు దేశాలు మాత్రమే కాదు.. అంతకు మించి.. కష్టకాలంలో మేం స్నేహితులమనే విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నా అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టు ఆసక్తికరంగా మారింది.

# సెల్ఫీ తీసుకుంటూ వెనక్కి నడుస్తూ 5గురు చనిపోయారు



**హైదరాబాద్ పెన్ పవర్:** పండుగకు కాస్త ముందుగా చోటు చేసుకున్న విషాదం.. పలు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. హైదరాబాద్ మహానగరానికి చెందిన కుర్రాళ్లు శనివారం సెలవు కావటంతో.. సరదాగా కొండపోచమ్మ సాగర్ డ్యాంలోకి దిగి.. సెల్ఫీల కోసం వెనక్కి నడుస్తూ మునిగిపోయిన దారుణం చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లాలో చోటు చేసుకున్న ఈ విషాద ఉదంతంలో ఏడుగురు స్నేహితుల్లో ఐదుగురు మృత్యువాత పడ్డారు. మిగిలిన ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన జతిన్.. మిర్గానిక్.. ధనుష్.. లోహిత్..దినేష్.. తాయిలు.. మహమ్మద్ ఇబ్రహీం ఏడుగురు మంచి స్నేహితులు.శనివారం వీకెండ్ కావటంతో ఉదయం 8 గంటల వేళలో టూవీలర్ వాహనాల మీద ఈ ఏడుగురు స్నేహితులు ముషీరాబాద్ నుంచి బయలుదేరారు. టూవీలర్ల మీద కొండపోచమ్మ జలాశయం సందర్శనకు వెళ్లిన వారు.. ఒక్కొక్కరుగా నీటిలోకి దిగి స్నానాలు చేస్తున్నారు. ఫోటోలు.. వీడియోలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి ఒక్కొక్కరుగా గల్లంతయ్యారు.మహమ్మద్ ఇబ్రహీం.. మిర్గానిక్ లు ఇద్దరు ప్రాణాలతో బయటపడగా.. మిగిలిన వారు గల్లంతయయారు. జరిగిన ఉదంతంపై పోలీసులకు సమాచారం ఇవ్వటంతో.. ఘటనాస్థలానికి వారు చేరుకున్నారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. ఐదు మృతదేహాలను వెలికి తీశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.మరణించిన ఐదుగురిలో ధనుష్.. లోహిత్ ఇద్దరు అన్నదమ్ములు కావటం గమనార్హం. వీరిద్దరు భోలక్ పూర్ డివిజన్ లోని ఇందిరానగర్ లో నివసిస్తూ ఉంటారు. వీరి తండ్రికి ఫోటో స్టూడియో ఉంది. ఆయనకు ఒక కుమార్తె.. ఇద్దరు కుమారులు. చేతికి వచ్చిన కొడుకులు ఇద్దరూ..ఈ రకంగా మృత్యువాత పడటం మింగుడుపడనిదిగా మారింది. బన్సీలాల్ పేటకు చెందిన చీకట్ల దినేశ్వర్ ఇంజనీరింగ్ చదువుతుండగా.. అత్తాపూర్ లోని ఎస్పీ నగర్ కు చెందిన సాహిల్.. ఖైరతాబాద్ కు చెందిన జతిన్ డిప్లొమా చదువుతున్నాడు.జలాశయంలోకి దిగిన తర్వాత.. లోహిత్.. ధనుశ్.. దినేశ్వర్.. జతిన్ లు ఫోనో లో సెల్ఫీలు తీసుకుంటూ నీటిలోకి వెనక్కి నడుస్తూ లోతులోకి జారారు. రక్షించాలని ఆర్తనాదాలుచేశారు. వీరి పరిస్థితిని గుర్తించిన సాహిల్ వారిని కాపాడేందుకు వెళ్లడంతో వారు గట్టిగా పట్టుకున్నారు. తమను సేవ్ చేయాలని 20 నిమిషాల పాటు సాహిల్ అరిచినా ఎవరూ రాలేదు. ఇదిలా ఉండగా.. మిగిలిన ఇద్దరు భయంతో ఏడుస్తూ పరుగుతీసి..అక్కడ చేపలు పడుతున్న వారికి సమాచారాన్ని ఇచ్చి.. వారిని తీసుకొచ్చే లోపే.. ఐదుగురునీట మునిగారు.ఈ దుర్ఘటన గురించి సమాచారం అందినంతనే పోలీసులు రాగా.. కాసేపటికే సిద్దిపేట సీపీ అనూరాధ జలాయశయంవద్దకు వచ్చారు. గల్లంతైన వారి కోసం 20 మంది గజ ఈతగాళ్లను.. బోటను తెప్పించి గాలింపు చేపట్టారు. ఈ ప్రక్రియ మొత్తం మధ్యాహ్నం 1.30 గంటలకు మొదలుకాగా.. రాత్రి 7.30 వరకు సాగాయి. ఆ తర్వాత వారిని గుర్తించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉదంతం షాక్ కు గురి చేస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆరఎస్ సీనియర్ నేత కేటీఆర్, హరీశ్ మొదలుకొని.. పలువురు ప్రముఖులు తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బీసీసీఐ రివ్యూ మీటింగ్.. రంజీ ట్రోఫీ ఆడనున్న కోహ్లీ, రోహిత్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కష్టకాలం నడుస్తుంది. ఇప్పటికే టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ దిగ్గజ ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్ లో ఘోరంగా విఫలమవుతున్నారు. ముఖ్యంగా ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా నిరాశపరిచారు. రోహిత్ ఆడిన ఐదు ఇన్నింగ్స్ ల్లో సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యాడు. చెత్త ఫామ్ కారణంగా చివరి టెస్ట్ లో హిట్ మ్యాన్ కు చోటు దక్కలేదు. మరోవైపు కోహ్లీ ఒక సెంచరీ మినహా మిగిలిన ఇన్నింగ్స్ ల్లో విఫలమయ్యాడు. జూన్ వీరిద్దరినీ బీసీసీఐ దేశవాళీ క్రికెట్ ఆడాలని సూచిందంట. రిపోర్ట్స్ ప్రకారం బీసీసీఐ రివ్యూ మీటింగ్ లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాల్సిందిగా కోరిందట. బోర్డు సమావేశంలో ఆటగాళ్లందరూ వీలు చిక్కినప్పుడల్లా దేశవాళీ క్రికెట్ ఆడాలని ఆదేశించినట్టు సమాచారం. ప్రధాన కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అగార్కర్ తో పాటు ఫిజియో అనుమతిస్తే మాత్రమే ఆటగాడు దేశవాళీ మ్యాచ్‌లకు దూరంగా ఉండొచ్చు. కానీ గంభీర్ ఇటీవలే ఆస్ట్రేలియా పర్యటన తర్వాత ఆటగాళ్లందరూ దేశవాళీ క్రికెట్ ఆడాలని సూచించాడు. దీంతో కోహ్లీ, రోహిత్ ను త్వరలో రంజీ ట్రోఫీలో చూసే అవకాశం ఉంది.

2025 డబ్ల్యూటీసీ టెస్ట్ సిరీస్ ను భారత్ జూన్ నెల నుంచి ప్రారంభించనుంది. ఇందులో భాగంగా ఇంగ్లాండ్ గడ్డపై భారత్ 5 టెస్టులు ఆడనుంది. ఈ సిరీస్ రోహిత్, కోహ్లీలకు కీలకం కానుంది. ఈ సిరీస్ లో విఫలమైతే వీరి టెస్ట్ కెరీర్ దాదాపు ముగిసినట్టే. రోహిత్ శర్మ చివరిసారిగా 2016లో దేశవాళీ మ్యాచ్ ఆడగా, విరాట్ కోహ్లీ 2012 నుంచి దేశవాళీ క్రికెట్ కు దూరంగా ఉంటూ వస్తున్నాడు. 2024లో టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ, రోహిత్ సగటు 25 కంటే తక్కువగా ఉంది. జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ ఉండడంతో రోహిత్, కోహ్లీ ఆడడం కష్టమే.

# ట్రిపుల్ సెంచరీతో చెలరేగిన 14 ఏళ్ళ అమ్మాయి.. స్మృతి మంధాన రికార్డును బద్దలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్ 19 క్రికెట్ లో 14 ఏళ్ల ముంబై ఓపెనర్ ఇరా జాదవ్ వన్డేల్లో సంచలన ఇన్నింగ్స్ తో మెరిసింది. ఆదివారం( ఫిబ్రవరి 12) అండర్ 19 క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేసి ఔరా అనిపించింది. 14 ఏళ్ల ముంబై ఓపెనర్ అండర్ 19 వన్డే క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేసిన తొలి భారత మహిళల క్రికెట్‌గా నిలిచి చరిత్ర సృష్టించింది. ఓవరాల్ గా 157 బంతుల్లో 346 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. మేఘాలయతో జరిగిన మ్యాచ్ లో ఘనత సాధించింది. జాదవ్ మారథాన్ ఇన్నింగ్స్‌లో ఏకంగా 42 ఫోర్లు, 16 సిక్సర్‌లు ఉన్నాయి. ఇరా జాదవ్ విధ్వంసంతో ముంబై 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 563 పరుగుల భారీ స్కోరు చేసింది. భారత మహిళా దేశీయ క్రికెట్ లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. అండర్ 19 క్రికెట్ లో ఇప్పటివరకు అత్యధిక వ్యక్తిగత స్కోర్ చేసిన భారత మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన రికార్డును బద్దలు కొట్టింది. ఎనిమిదేళ్ల వయసులో మొదటిసారి బ్యాట్ పట్టిన 2025 డబ్ల్యూపీఎల్ వేలానికి తన పేరును నమోదు చేసుకున్నా అన్ సోల్డ్ గా మిగిలి పోయింది. జాదవ్ 220.38 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న మహిళల అండర్ 19 వన్ డే ట్రోఫీలో జాదవ్‌కి ఇది రెండో మ్యాచ్. అంతకుముందు మ్యాచ్‌లో ఆమె 102 బంతుల్లో 10 ఫోర్లు, రెండు సిక్సర్లతో 88 పరుగులు చేసింది. ఇటీవలే ఓపెనింగ్ డోర్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జాదవ్ మాట్లాడుతూ జెమిమా రోడ్రిగ్స్ తన రోల్ మోడల్ అని వెల్లడించింది.

# లిటన్ దాస్, షకీబ్‌కు నో ఛాన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి బంగ్లాదేశ్ జట్టు ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం బంగ్లాదేశ్ తమ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆదివారం (జనవరి 12) బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించిన జట్టులో ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్, వికెట్ కీపర్ లిట్టన్ దాస్‌లకు చోటు దక్కలేదు. ఎన్నో సంవత్సరాలుగా బంగ్లా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్న షకీబ్ పై వేటు పడడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గత ఏడాది ఐదు వన్డేల్లో ఆరు పరుగులు మాత్రమే చేసిన లిటన్ దాస్ కు సెలక్టర్లు చోటివ్వలేదు.

పాకిస్థాన్, యూఏఈ వేదికలుగా జరగబోయే ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ జట్టుకు నజ్ముల్ హొస్సేన్ శాంటో కెప్టెన్ గా వహరించనున్నాడు. సీనియర్ ప్లేయర్లు మహ్మదుల్లా, ముష్ఫికర్ రహీమ్‌లు జట్టులో స్థానం దక్కించుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ ఏ బంగ్లాదేశ్ ఉంది. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు ఇదే గ్రూప్ లో ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ ఫిబ్రవరి 20 న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 24 న న్యూజిలాండ్ తో.. ఫిబ్రవరి 27 న పాకిస్థాన్ తో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.

**ఛాంపియన్స్ ట్రోఫీకి బంగ్లాదేశ్ జట్టు:**
నజ్ముల్ హొస్సేన్ శాంటో (కెప్టెన్), మెహిదీ హసన్ మిరాజ్, సౌమ్య సర్కార్ , తంజిద్ హసన్, తౌంజిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, మహ్మదుల్లా, జాకర్ అలీ, రిషాద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్ , పర్వేజ్ హొస్సేన్, తంజైమ్ హసన్ షకీబ్, నసుమ్ అహ్మద్, నహిద్ రానా




# బికినీ ట్రీట్ లో శ్రేయా క్యూట్ స్మైల్






టాలీవుడ్ లో చిన్న పాత్రలతో కెరీర్ మొదలుపెట్టిన శ్రేయా ధన్వంతరి ఇప్పుడు బాలీవుడ్ డిజిటల్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. తాజాగా హవాయ్ లోని వైమనలో బీచ్ లో గడిపిన తన తాజా ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకుంటూ మరోసారి నెటిజన్లను కట్టిపడేసింది. సముద్ర అలలతో ఆడుకుంటూ అందంగా సగరతీర సుందరిగా కనిపించిన శ్రేయా, కలర్ ఫుల్ బికినీలో తన ఫిట్‌నెస్ ను హైలైట్ చేస్తూ సోషల్ మీడియాలో హీట్ పెంచింది. ఈ ఫోటోల్లో ఆమె ట్రెండీ లుక్ కు తోడు ఆమె స్మైల్ కూడా అదనపు ఆకర్షణగా మారింది. "వాటర్ బేబీ" అని క్యాప్షన్ ఇచ్చి పలు ఫోటోలను షేర్ చేసిన ఆమె, ఫ్యాన్స్ నుంచి విశేష స్పందనను అందుకుంది. ట్రెండీ బికినీ లుక్ తో స్టన్నింగ్ గా మెరిసిన శ్రేయా, హవాయ్ సముద్ర తీరంలో తన మైదానాన్ని చూపించింది. సహజ సౌందర్యానికి పర్యావరణం కలిసివచ్చినట్లు ఆమె పిక్స్ చూస్తే అర్థమవుతోంది. ట్రెండీ డ్రెస్సింగ్ కి స్టైలిష్ పర్సనాలిటీ ని జోడించి ఫోటోలలో తన సొగసును కుర్రాళ్లకు ఆహ్లాదం చేస్తోంది. కెరీర్ విషయానికి వస్తే, శ్రేయా మొదట టాలీవుడ్ లో జోష్ వంటి చిత్రాలతో ప్రారంభించింది. తర్వాత "స్నేహగీతం" చిత్రంలో నటించి ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ చిత్రాలతో ఆశించిన గుర్తింపు రాకపోవడంతో ఆమె బాలీవుడ్ పై దృష్టి పెట్టింది. అక్కడ ఆమె "వై చీట్ ఇండియా" వంటి సినిమాతో మంచి పేరు సంపాదించుకుంది. ఇక వెబ్ సిరీస్ లో అయితే ఆమె తన కంటూ ఓ ప్రత్యేకమైన మార్క్ ను క్రియేట్ చేసుకుంది. "ది ఫ్యామిలీ మాన్" "స్కామ్ 1992" వంటి హిట్ ప్రాజెక్టులతో మరింత గుర్తింపు పొందిన శ్రేయా, నటనతో పాటు గ్లామర్ షోలోనూ తనదైన ముద్ర వేశారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే శ్రేయా, తరచుగా తన ఫోటోషూట్ లతో అభిమానులను అలరిస్తుంది. ఇటీవల బీచ్ లో ఫోటోలు షేర్ చేసి నెటిజన్ల మనసును దోచుకున్న ఈ సుందరి, ఫిట్‌నెస్ మరియు ఫ్యాషన్ కు సమపాళ్ళలో ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది. ట్యాటూ డిజైన్ ను హైలైట్ చేస్తూ, తక్కువ డ్రెస్సింగ్ తోనూ ఆకర్షణీయంగా కనిపించగల అందం ఆమె సొంతం. ప్రస్తుతం శ్రేయా నెక్స్ట్ ప్రాజెక్ట్స్ పై దృష్టి పెట్టి బిజీగా ఉంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com